# Inaugural launch of online Pre-departure Orientation Training Programme

April 07, 2021

---

# ఆన్‌లైన్ ప్రీ-డిపార్చర్ ఓరియెంటేషన్ శిక్షణ కార్యక్రమం ప్రారంభోత్సవం

ఏప్రిల్ 07, 2021

వలస కార్మికుల కోసం ప్రీ-డిపార్చర్ ఓరియెంటేషన్ శిక్షణ (పీడీఓటీ) కేంద్రాల్లో జరుగుతున్న భౌతిక శిక్షణకు అనుబంధంగా, మొట్టమొదటి ఆన్‌లైన్ పీడీఓటీ కార్యక్రమాన్ని నేడు ప్రారంభించారు. కోవిడ్ నియంత్రణల నేపథ్యంలో సాంకేతికత ప్రయోజనాన్ని ఉపయోగించేందుకు ప్రొటెక్టర్ ఆఫ్ ఎమిగ్రంట్స్ (పీఓఈ) ముంబై మరియు ఇతర పీఓఈల భాగస్వామ్యంతో విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఈ చర్యలు చేపట్టింది. వ్యక్తిగతంగా శిక్షణకు హాజరయ్యే పరిస్థితుల్లో లేని ఔత్సాహిక వలసదారులకు సులభంగా సేవలందించడం కోసం అలాగే దీన్ని మరింత మందికి అందుబాటులో ఉంచేందుకు వీలుగా కోవిడ్ నియంత్రణలు తొలగిన తర్వాత కూడా ఈ ఆన్‌లైన్ పీడీఓటీ కొనసాగుతుంది.

ఇందులో పాల్గొన్నవారిని ఉద్దేశించి సెక్రటరీ (సీపీవీ & ఓఐఏ) శ్రీ సంజయ్ భట్టాచార్య మాట్లాడుతూ, సురక్షితమైన మరియు న్యాయపరమైన వలసల భరోసా కోసం పీడీఓ శిక్షణ ప్రాధాన్యతను ఉద్ఘాటించారు. ఔత్సాహిక వలసదారులు, మరీ ముఖ్యంగా పీడీఓటీ కేంద్రాలకు వెళ్లేందుకు ఎక్కువ దూరం ప్రయాణం చేయల్సిన అవసరం ఉన్నవారు వ్యక్తిగతంగా లేదా ఆన్‌లైన్ ద్వారా పాల్గొనడాన్ని ఎంచుకోవచ్చని చెప్పారు. వలస కార్మికులు తమ భద్రత మరియు రక్షణకు భరోసా కోసం గమ్య దేశం యొక్క సంస్కృతి, భాష మరియు నిబంధనలను తెలుసుకోవడానికి పీడీఓ శిక్షణ తోడ్పడుతుందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ప్రభుత్వం తరఫున అంటే భారతీయ సామాజిక సంక్షేమ నిధి (ఐసీడబ్ల్యూఎఫ్), ప్రవాసీ భారతీయ బీమా యోజన (పీబీబీవై), ఇ-మైగ్రేట్ పోర్టల్, ఎంఏడీఏడీ పోర్టల్, ప్రవాసీ భారతీయ సహాయతా కేంద్రాలు (పీబీఎస్కేలు) చేపడుతున్న సంక్షేమ చర్యలు అలాగే భారతీయ రాయబార కార్యాలయాలు మరియు దౌత్య కార్యాలయాల్లో

24x7 హెల్ప్‌లైన్‌ల గురించి తెలుసుకునే అవకాశాన్ని కూడా ఈ కార్యక్రమం అందిస్తుంది.

పీఓఈలు, ఎన్ఎస్‌డీసీ, రాష్ట్ర ప్రభుత్వాలు, నియామక ఏజెంట్లు (ఆర్ఏలు) మరియు పీడీఓటీ కేంద్రాలు అన్నీ ఈ చొరవను ముందుకు తీసుకెళ్లేందుకు సన్నద్ధమవుతున్నాయి, దీనివల్ల అత్యధిక సంఖ్యలో ఔత్సాహిక వలసదారులు తమ ప్రయాణానికి ముందే శిక్షణ పొందేందుకు దోహదం చేస్తుంది. పీఓఈ ముంబై నిర్వహించిన ఈ హైబ్రిడ్ మాడ్యూల్‌లో ఔత్సాహిక వలసదారులు వ్యక్తిగతంగా మరియు ఆన్‌లైన్‌లో, అలాగే వలస చక్రంలోని అన్ని పక్షాలు హాజరయ్యారు. ఈ చొరవ ఔత్సాహిక వలసదారులకు మెరుగైన నైపుణ్యాలను అందించడంతో పాటు వారి వలస గమనంలో మరింత సమర్థవంతగా తీర్చిదిద్దుతుందన్న విశ్వాసాన్ని మంత్రిత్వ శాఖ వ్యక్తం చేసింది.

**న్యూఢిల్లీ**
**ఏప్రిల్ 07, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.